ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరణించినప్పుడు తన తెల్లని కంచరగాడిదను, తన ఆయుధాలను మరియు దానంగా ఇచ్చిన భూమిని మాత్రమే వదలి వెళ్ళారు. ఇవి తప్ప ఆయన ఒక్క దిర్హముగాని, దీనారుగాని, బానిసగాని, బానిసరాలిని గాని, మరే వస్తువును కూడా వదలి వెళ్ళలేదు

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బావమరిది, ఉమ్ముల్ ముమినీన్ జువైరియహ్ బింతె అల్-హారిథ్ సోదరుడైన అమర్ ఇబ్నె అల్-హారిథ్ రదియల్లాహు అన్హుమ్ ఇలా పలికినారు: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరణించినప్పుడు తన తెల్లని కంచరగాడిదను, తన ఆయుధాలను మరియు దానంగా ఇచ్చిన భూమిని మాత్రమే వదలి వెళ్ళారు. ఇవి తప్ప ఆయన ఒక్క దిర్హముగాని, దీనారుగాని, బానిసగాని, బానిసరాలిని గాని, మరే వస్తువును కూడా వదలి వెళ్ళలేదు.
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ నమోదు చేసినారు:]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరణించినప్పుడు, తాను స్వారీ చేసే తన తెల్లని కంచరగాడిదను, తాను ధరించే తన ఆయుధాలను మరియు ఆయన ఆరోగ్యంగా ఉన్నప్పుడు బాటసారుల కోసం దానం చేసిన కొంత భూమిని మాత్రమే వదలివెళ్ళారు. ఇవి తప్ప ఆయన వెండి దిర్హముగానీ, బంగారు దీనారు గానీ, బానిస గానీ, బానిసరాలిని గానీ, మేకలను గానీ, ఒంటెలను గానీ లేదా మరే ఇతర సంపదను గానీ వదలి వెళ్ళలేదు.

https://sunnah.global/hadeeth/te/show/65821